ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM




fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

30-5-2025 శుక్రవారం

## అల్లు అర్జున్ గద్దర్ అవార్డుపై విమర్శలు



తెలంగాణలో గద్దర్ పేరిట అందజేసిన అవార్డులుఇప్పుడు వివాదాస్పదంగా మారాయి. ప్రముఖ నటుడు అల్లు అర్జున్ కు ఉత్తమ నటుడిగా, 'కల్కి 2898 ఏ.డి. సినిమాకు దర్శకత్వం వహించిన నాగ్ అశ్విన్‌కు ఉత్తమ దర్శకుడిగా గద్దర్ అవార్డు ప్రకటించడాన్ని పలువురు విమర్శిస్తున్నారు. ఈ అవార్డుల ఎంపిక గద్దర్ ఆశయాలకు వ్యతిరేకంగా ఉందంటూ, తెలంగాణ ప్రజాసాంస్కృతికవేదికతీవ్రఆగ్రహంవ్యక్తంచేసింది. రజాకార్‌సినిమాపెభ్యంతరంవేదికఅధ్యక్షుడుభూపతివెంకటేశ్వర్లు మాట్లాడుతూ, 'రజాకార్' చిత్రాన్ని ఉత్తమ చారిత్రక చిత్రంగా ఎంపిక చేయడం ద్వారా తెలంగాణ చరిత్రను తిప్పిచూసే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. ఈ చిత్రం తెలంగాణ సమాజాన్ని కించపరిచేలా ఉందని,ఇటువంటి సినిమాలకుగద్దర్‌పేరిటఅవార్డులు ఇవ్వడందారుమన్నారు. గద్దర్ ఉద్యమాల ఆత్మను అవమానించేలా ఇవన్నీ ఉన్నాయనిఆరోపించారు. సీఎంరేవంత్‌స్పందించాలంటూడిమాండ్‌వేదిక వారు ఈ అవార్డులపై రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి తక్షణం స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు. గద్దర్ ఆశయాలను కాపాడే విధంగా అవార్డుల ఎంపిక జరిగి ఉండాలని, కమర్షియల్ సినిమాలకు గద్దర్ పేరిట గుర్తింపు ఇవ్వడం తగదని వారు స్పష్టం చేశారు. ప్రజా ఉద్యమాల్లో గద్దర్ పోషించిన పాత్రను గుర్తించి, ఆవిలువలకు తగినవారికే అవార్డులుఇవ్వాలన్నది వేదికఅభిప్రాయం.

## ఆర్‌బిఐ:వద్ద 879 మె.టన్నుల గోల్డ్






భారతీయ రిజర్వ్ బ్యాంక్ 2025 మార్చి 31 నాటికి తమ వద్ద ఉన్న బంగారు నిల్వలపై కీలక సమాచారం విడుదల చేసింది. ఈ తేదీ నాటికి మొత్తం 879.58 మెట్రిక్ టన్నుల బంగారం ఉన్నట్లు తెలిపింది. దీని విలువ రూ. 4.32 లక్షల కోట్లుగా పేర్కొంది. గత ఏడాది ఇదే సమయంలో అంటే 2024 మార్చికి 822.10 మెట్రిక్ టన్నుల పసిడి మాత్రమే ఉండగా, ఏడాది వ్యవధిలో 57.48 మెట్రిక్ టన్నులు పెరిగినట్లు వెల్లడించింది.బ్యాంకింగ్ రంగంలో మోసాలు తీవ్రంగా పెరిగినవాస్తవం ఇక మరోవైపు బ్యాంకింగ్ రంగంలో పెరుగుతున్న మోసాలపై కూడా ఆర్‌బీఐ గణాంకాలు వెల్లడించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో నమోదైన బ్యాంక్ మోసాల విలువ రూ. 36,014 కోట్లకు చేరినట్లు తెలిపింది. ఇది గత ఆర్థిక సంవత్సరం నీ24తో పోలిస్తే మూడు రెట్లు అధికమని పేర్కొంది. బ్యాంకింగ్ వ్యవస్థలో భద్రతా లోపాలు, మానవ ప్రమేయంతోజరిగే మోసాల కారణంగా ఈస్థాయిలో నష్టం ఎదురవు తోందని అభిప్రాయపడింది.వివిధ రంగాల్లో ఆర్‌బీఐ తీరుపై చర్చ బంగారం నిల్వలు పెరగడం దేశ ఆర్థిక స్థిరతకు బలమైన సంకేతంగా భావించబడుతున్నా, బ్యాంకింగ్ మోసాల విషయంలో కేంద్ర బ్యాంక్ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చ మొదలైంది. సైబర్ భద్రతా ప్రమాణాలు, లోపాల నివారణకు చర్యలు, కఠిన నిబంధనలు అమలు చేయాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. రిజర్వ్ బ్యాంక్ ఈ అంశాల్లో ముందుగానే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆర్థిక వర్గాలు సూచిస్తున్నాయి.

## మిస్ వరల్డ్ పోటీలు బాలీవుడ్ తారల డ్యాన్స్ లతో సందడి





హైదరాబాద్ లో మిస్ వరల్డ్ ఫైనల్స్‌కు రంగం సిద్ధమవుతోంది.మూడు వారాలుగా ఉత్కంఠభరితంగా సాగుతున్న మిస్ వరల్డ్ 2025పోటీలుతుది అంకానికి చేరుకున్నాయి. శనివారం,మే 31న సాయంత్రం 6 గంటలకు హైటెక్స్‌లోనికన్వెన్షన్‌సెంటర్‌లో ఈ వేడుకలు జరగనున్నాయి. ఈకార్యక్రమంకోసంనిర్వాహకులుభారీ ఏర్పాట్లు చేస్తున్నారు. మిస్ వరల్డ్ ఫైనల్స్ కోసం ప్రధాన వేదికను అత్యంత ఆకర్షణీయంగాతీర్చిదిద్దుతున్నారు. ఇందుకోసం విదేశాల నుంచి వచ్చిన నిపుణులైన డిజైనర్లు అహోరాత్రులు శ్రమిస్తున్నారు. ఈ వేడుకల్లో బాలీవుడ్ తారలు జాక్వెలిన్ ఫెర్నాండేజ్ ఇషాన్ ఖట్టర్‌తో పాటు పలువురు ప్రముఖ నటీనటులు తమ నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించనున్నారు.



సోనూసూద్ ఈ ప్రతిష్ఠాత్మక పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ప్రముఖనటుడు సోనూసూద్ 'మేఘా ఇంజినీరింగ్ గ్రూప్ డైరెక్టర్ సుధారెడ్డి, 2017 మిస్ వరల్డ్ విజేత మానుషి చిల్లర్ వ్యవహరిచనన్నారు. సేవా కార్యక్రమాలతో విశేష గుర్తింపు పొందిన సోనూ సూద్‌కు మిస్ వరల్డ్ సంస్థఈ ఏడాది మానవతావాది >>2

## ఆంధ్రకు పొంచి ఉన్న వాయుగుండం ముప్పు




ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలపై మళ్ళీ వాతావరణ విపరీత పరిస్థితులుముంచెత్తే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. బంగాళాఖాతంలోఏర్పడిన అల్పపీడనం ఇప్పుడు వాయుగుండంగా మారింది. దీనివల్ల రాబోయే రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని అధికారులుపేర్కొన్నారు. మత్స్యకారులు ,తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలనిఅధికారులుజారీచేశారు. వాయుగుండంప్రస్తుతం పారాదీప్‌కు తూర్పు ఈశాన్య దిశగా సుమారు 190 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది క్రమంగా కోస్తా జిల్లాల్లో 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని న వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రాబోయే 24గంటల్లో ఉత్తర కోస్తాజిల్లాల్లోభారీ వర్షాలుకురిసేఅవకాశముంది. శుక్రవారం కోస్తాంధ్రలోనిశ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురమన్యం, అల్లూరిసీతారామ రాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా >>2



## పాకిస్తాన్ తో కాల్పుల విరమణ పై ట్రంప్ వాదనను ఖండించిన భారత్

పహల్గాం లో ఉగ్రదాడి తర్వాత భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ఉధృతంగా సాగుతున్న వేళ తాను సుంకాల బూచి చూపి పాకిస్తాన్ తో కాల్పుల విరమణకు ఒప్పించానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదే పదే వాదిస్తున్నారు. ఇదే విషయాన్ని తాజాగా అమెరికా కోర్టుకూ చెప్పి తన సుంకాల నిర్ణయాన్ని సమర్థించుకునేందుకు ప్రయత్నించారు. అయితే అమెరికా కోర్టు మాత్రం ఈ వాదనను తోసిపుచ్చింది. సుంకాలపై ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకునే అధికారం కాంగ్రెస్ కు తప్ప అమెరికా అధ్యక్షుడికి లేదని తేల్చేసింది. సుంకాలపై ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకునే అధికారం లేదుఈ నేపథ్యంలో భారత్ స్పందించింది. అమెరికా కోర్టులో తన సుంకాల నిర్ణయాన్ని సమర్థించుకునే క్రమంలో ట్రంప్ చేసిన వాదనను కేంద్రం తోసిపుచ్చింది. సుంకాలపై తాను తీసుకున్న నిర్ణయాలను తిరగతోడితే భారత్‌పాక్ మధ్య తాను కుదిర్చిన కాల్పుల విరమణ రాజీ అర్థం లేకుండా పోతుందంటూ ట్రంప్ సర్కార్ చేసిన వాదనను భారత్ ఖండించింది. అసలు పాకిస్తాన్ తో కాల్పుల విరమణకూ, అమెరికా సుంకాలతో సంబంధమేలేదంటూ తేల్చేసింది. అధిక దిగుమతి సుంకాలతో >>2

## తెలంగాణలో కామర్స్ కోర్స్ లపైనే స్టూడెంట్స్ ఆసక్తి



తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్)2025 మొదటి విడత సీట్ల కేటాయింపు ప్రక్రియ పూర్తి అయింది. అయితే, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు పదో వంతు డిగ్రీ కళాశాలల్లో ఒక్క విద్యార్థి కూడా చేరకపోవడం ఆందోళన కలిగిస్తోంది. మొత్తం 805 కళాశాలలు ఉండగా, వాటిలో 74 కాలేజీల్లో సున్నా అడ్మిషన్లు నమోదయ్యాయి. ఆశ్చర్యకరంగా, ఈ జాబితాలో రాజన్నసిరిసిల్ల జిల్లాలోని ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకూడా ఉండటం గమనార్హం. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి, ఉపాధ్యక్షుడు ఈ. పురుషోత్తం, ఎస్‌కె. మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్ తదితరులు గురువారం దోస్త్ తొలి విడత అడ్మిషన్ల జాబితాను విడుదల చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరానికి (202526) సంబంధించి ఈ నెల 3న దోస్త్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ మొదలైంది. మొత్తం 89,572 మంది విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోగా, వారిలో 65,191 మంది వెబ్ ఆప్షన్లను సమర్పించారు. వీరిలో 60,436 మందికి సీట్లు లభించాయి. రాష్ట్రవ్యాప్తంగా 805 డిగ్రీ కళాశాలల్లో మొత్తం3,71,0 సీట్లు అందు బాటులో ఉన్నాయి. మాధ్యమాలగత ఏడాది మాదిరిగానే ఈసారి కూడా కామర్స్ కోర్సుల వైపే >>2

## అమెరికా: తెలుగు విద్యార్థులకు అవకాశాలు తగ్గిపోతున్నాయా?




బెంగుళూర్ కు చెందిన భరత్(పేరుమార్చాము) నగరంలోని ఓ ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ (మెకానికల్) చేసి ఎంఎస్ చదవడానికి అమెరికా వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఆరిజోనా స్టేట్ యూనివర్సిటీలో శరత్‌కు సీటు వచ్చింది. వీసాకు దరఖాస్తు చేసుకున్నారు. మే 20న దిల్లీలో వీసా స్లాట్ వచ్చింది. "ఆ స్లాట్ ఇంటర్వ్యూలో ఎన్నో ప్రశ్నలు అడిగారు. డేటా మైనింగ్ అంటే ఏమిటి? బిగ్ డేటా అంటే ఏమిటి అనే టెక్నికల్ ప్రశ్నలకు కూడా నేను సరిగ్గానే సమాధానం చెప్పాను. ఎక్స్‌పీరియన్స్ అడిగితే, నేను చేసిన స్టార్టప్ వర్క్ గురించి వివరించాను. కానీ, కారణం చెప్పకుండానే వీసాని రిజెక్ట్ చేశార్తు అని భరత్ చెప్పారు. ఈ వ్యవహారం తర్వాత అమెరికా వెళ్లాలన్న ఆసక్తి పోయిందని శరత్ చెప్పారు. "మళ్లీ వీసా కోసం అప్లై చేసే ఆలోచనే లేదు. యూకే వెళ్లాలా లేదా మన దేశంలోనే మంచి కాలేజీలో సీటు తెచ్చుకుని చదవాలా అని ఆలోచిస్తున్నా" అన్నారుభరత్.

**సెక్షన్ 214బీ ప్రకారం వీసాకి నేను అర్హుడిని కాదని చెప్పారు**: బీటెక్ సివిల్ ఇంజనీరింగ్‌లో 80 శాతం మార్కులు తెచ్చుకున్న గుంటూరుకి చెందిన ఫయాజ్, ఎంఎస్ చేసేందుకు న్యూయార్క్‌లోని సెరాక్యూస్ యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకున్నారు. అక్కడ సెలెక్ట్ కావడంతో పాటు ట్యూషన్ ఫీజులో 50 స్కాలర్ షిప్ కూడా వచ్చింది. దీంతో వీసాకి అప్లై చేశారు. "ఇటీవల దిల్లీలో వీసా ఇంటర్వ్యూకి హాజరు కాగా 11 ప్రశ్నలు అడిగారు. అన్నింటికీ నేను సరిగ్గానే సమాధానం చెప్పా. కానీ సెక్షన్ 214బీ ప్రకారం వీసాకి నేను అర్హుడిని కాదని చెప్పారు. సెక్షన్ 214బీ అంటే ఈసారికి అర్హత లేదు అని అర్థం. నాతో పాటు వెళ్లిన మా బ్యాచ్ 10మందికి ఇలానే రిజెక్ట్ అయింది. ఇంకా ఏం చేయాలో డిసైడ్ కాలేదు" అని ఫయాజ్ చెప్పారు. రాజమండ్రికి చెందిన విద్యార్థిని శ్రేయది కూడా దాదాపు ఇదే అనుభవం.

**ట్రంప్ నిర్ణయం కంటే ముందు నుంచే రిజెక్షన్‌లు:**అమెరికాలో చదువుకోవాలనుకునే విదేశీ విద్యార్థుల వీసా ఇంటర్వ్యూలను తాత్కాలికంగా నిలిపేయాలని ఆ దేశ అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ ఇటీవలే నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే షెడ్యూలింగ్ అయిన స్టూడెంట్ వీసా ఇంటర్వ్యూలను కొనసాగించవచ్చని, మే 27 నుంచి కొత్తవి షెడ్యూల్ చేయొద్దని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా ఎంబసీలను ఆదేశించారు. విశ్వవిద్యాలయాలను రాజకీయ పోరాటాలకు వేదికగా మార్చకూడదని అంటున్న ట్రంప్ ప్రభుత్వం, అమెరికా విలువలను వ్యతిరేకించే విద్యార్థుల గురించి ప్రభుత్వానికి సమాచారం ఇవ్వాలని ఆదేశించింది. >>2





## కవిత వ్యాఖ్యలు నిజమేనంటూ రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు

తెలంగాణ రాజకీయాల్లో మరోసారి సంచలనానికి దారితీసిన వ్యాఖ్యలు గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసినవి. ఇటీవల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన రాజకీయ విలీనం ఆరోపణలకు మద్దతుగా మాట్లాడిన రాజాసింగ్, తన పార్టీ నేతలపై సంచలన ఆరోపణలు చేశారు. ముఖ్యంగా కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌ను పరోక్షంగా ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ బీజేపీలో కొత్త చర్చకు దారితీశాయి. బీజేపీలో అంతర్గత ఘర్షణలు బయటపడుతున్నాయా? హైదరాబాద్‌లోఈరోజురాజాసింగ్ మాట్లాడుతూ, ఎమ్మెల్సీ కవిత ఎపిసోడ్‌లో తాను అభిప్రాయం వెల్లడించినప్పటి నుంచి కరీంనగర్ కేంద్రంగా తనపై కొందరు యుద్ధం ప్రారంభించారని పరోక్షంగా బండి సంజయ్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. గతంలో రాజాసింగ్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మధ్య తలెత్తిన విభేదాలను బండి సంజయ్ చొరవ తీసుకుని పరిష్కరించిన విషయం తెలిసిందే. అయితే, ఇప్పుడు బండి సంజయ్‌నే లక్ష్యంగా చేసుకుని రాజాసింగ్ వ్యాఖ్యలు చేయడం కమలం పార్టీలో మరోసారి అంతర్గత పోరును స్పష్టం చేస్తోంది.

**కవిత వ్యాఖ్యలు - రాజకీయ విలీనం ఆరోపణలు:** ఇటీవల కవిత మీడియాతో మాట్లాడుతూ, బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసే ప్రతిపాదన తాను జైల్లో ఉన్నప్పుడే వచ్చిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను పార్టీలో ఉన్నంతకాలం అది సాధ్యం కాదనే ఉద్దేశంతోనే తనను కేసీఆర్‌కు దూరం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. తనను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని, కేసీఆరే తన నాయకుడని, ఇతరుల నాయకత్వంలో తాను పనిచేయనని కవిత స్పష్టం చేశారు.

**రాజాసింగ్ స్పందన - బీజేపీ వ్యూహాలపై విమర్శలు:**ఈ వ్యాఖ్యలకు అనూహ్యంగా మద్దతు పలికిన రాజాసింగ్, బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ విలీనమవుతుందని కవిత చెప్పిన మాటలు నిజమేనేమో అని అన్నారు. పెద్ద ప్యాకేజీ దొరికితే మనవాళ్లు ఎప్పుడో బీఆర్ఎస్‌తో కలిసిపోయేవారు అని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రతి ఎన్నికల్లోనూ బీజేపీ నేతలు ప్రత్యర్థులతో కుమ్మక్కయ్యారని, దానివల్ల పార్టీ తీవ్రంగా నష్టపోయిందని ఆయన గతంలోనూ సంచలన ఆరోపణలు చేసిన విషయం విదితమే. రాజాసింగ్ చేసిన ఈ వ్యాఖ్యలు, కవిత ఆరోపణలకు మద్దతుగా ఉన్నట్లుగా కనిపించడమే కాకుండా, బీజేపీలో ఏకీభవనం లేకపోవడం, అసహనం పెరుగుతున్నదీ స్పష్టంగా చూపిస్తున్నాయి. ఒక వైపు కవిత రాజకీయ విలీనం ఆరోపణలు చేస్తుండగా, మరోవైపు రాజాసింగ్ వాటికి మద్దతు పలుకుతూ తన పార్టీ నేతలపైనా విమర్శలు చేయడం, తెలంగాణ రాజకీయాల్లో ఊహించని మలుపులు తెస్తోంది.



## ఎట్టకేలకు జెత్వానీ కేసులో ఆంజనేయులుకు బెయిల్

### ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్

### నటి కాదంబరీ జెత్వానీ

ఏపీ రాజకీయ, పరిపాలనా వర్గాల్లో తీవ్ర చర్చలకు దారితీసిన నటి కాదంబరి జెత్వానీకేసులో ఎట్టకేలకు కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో రెండో నిందితుడిగా ఉన్న సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులుకు బెయిల్ లభించింది. గురువారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పలు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.


**కేసు నేపథ్యం:**ముంబైకి చెందిన సినీ నటి కాదంబరి జెత్వానీ గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తీవ్ర క్షోభకు గురయ్యారంటూ ఆరోపణలు చేశారు. ఆమెపై చట్టవిరుద్ధంగా కేసులు నమోదు చేసి, రాజకీయ కక్షసాధన కోణంలో అరెస్ట్ చేయించారని ఆరోపణలున్నారు. ఈ చర్యల వెనుక ఉన్నదిగా భావించబడుతున్న పీఎస్ఆర్ ఆంజనేయులు ఈ వ్యవహారంలో రెండో నిందితుడిగాసీబీఐవిచారణలోగుర్తించబడ్డారు. అరెస్ట్, విచారణ:జెత్వానీ ఫిర్యాదుతో దర్యాప్తులోకి దిగిన రాష్ట్ర సీఐడీ అధికారులు గత నెలలో పీఎస్ఆర్ ఆంజనేయులను అదుపులోకి తీసుకున్నారు. ఆయనపై విస్తృతంగా విచారణ చేపట్టారు. విచారణ అనంతరం, తన హక్కులను ఉల్లంఘించి అక్రమంగా అరెస్ట్ చేశారంటూ హైకోర్టును ఆశ్రయించారు.

**హైకోర్టుబెయిల్:**విచారణ అనంతరం పీఎస్ఆర్ ఆంజనేయులు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. ఆయన అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న ఉన్నత న్యాయస్థానం, కొన్ని షరతులు విధిస్తూ బెయిల్ మంజూరు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. కేసు తదుపరి విచారణ కొనసాగనుంది. ఇప్పటికే జెత్వానీ తనపై జరిగిన అన్యాయంపై పలు ఛానళ్లలో, సోషల్ మీడియాలో తన అభిప్రాయాలను వ్యక్తీకరించడంతో ఈ కేసు మరింత ప్రజాదృష్టిని ఆకర్షించింది. ఈ కేసు తదుపరి విచారణ ఇంకా కొనసాగనుండగా, కొత్త మలుపులు తిరిగే అవకాశాలు లేకపోలేదని న్యాయవాద వర్గాలు భావిస్తున్నాయి. పీఎస్ఆర్ ఆంజనేయులకు లభించిన బెయిల్ ద్వారా వారు తాత్కాలికంగా చట్టబద్ధ రక్షణ పొందినప్పటికీ, ఈ కేసులో మరిన్ని వివరాలు వెలుగులోకి రానుండడం ఖాయం. గత ప్రభుత్వ పాలనలో జరిగిన అక్రమాలపై పూర్తి స్థాయిలో విచారణ జరగాల్సిన అవసరం ఉందనిపౌరసంఘాలుఅభిప్రాయపడుతున్నాయి .ఇతర నిందితులు అయిన ఐపీఎస్ అధికారి కాంతిరాణా టాటా, విశాల్ గున్నీ, హనుమంతరావు, సత్యనారాయణ, మరియు న్యాయవాది వెంకటేశ్వర్లు వంటి వారు 2025 జనవరి 7న షరతులతో కూడిన ముందస్తు బెయిల్ పొందారు .

## ఒడిశా: విజిలెన్స్ అధికారులకు దొరికిన అవినీతి తిమింగలం

ఒడిశారాష్ట్ర రాజధాని భువనేశ్వర్‌లో భారీ అవినీతి కేసు వెలుగులోకి వచ్చింది. రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖలో చీఫ్ ఇంజనీర్‌గా సేవలందిస్తున్న బైకుంత నాథ్ సారంగి అనే అధికారి 2 కోట్లకు పైగా రూపాయల అక్రమ నగదుతో పట్టుబడటంతో, రాష్ట్రవ్యాప్తంగా ఈ అంశం సంచలనం రేపింది. ఒడిశాలోని అంగుల్, భువనేశ్వర్, పిపిలి (పూరి) లోని ఏడు ప్రదేశాలలో ఏకకాలంలో జరిపిన దాడుల్లో విజిలెన్స్ విభాగం దాదాపు రూ.2.1 కోట్ల నగదును స్వాధీనం చేసుకుంది. విజిలెన్స్ అధికారులువచ్చేసరికి సారంగి తన ఫ్లాట్ కిటికీలోంచి బయటకు విసిరి నగదు కట్టలను పారవేసేందుకు ప్రయత్నించాడు. వెంటనే అతడిని అదుపులోకి తీసుకుని ఆ నోట్ల కట్టలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అంగుల్‌లోని అతని నివాసంలో రూ.1.1 కోట్లు, భువనేశ్వర్ ఫ్లాట్‌లో మరో కోటి రూపాయలు దొరికాయి. ఇంకా ఇతర ప్రదేశాల్లో పట్టుబడ్డ నగదు, >>2

## ఆర్‌సీబీ:పంజాబ్‌పై చిరస్మరణీయ విజయం





ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా,గురువారం జరిగిన మ్యాచ్‌లో ఆర్‌సీబీ 8 వికెట్ల తేడాతో(10 ఓవర్లు మిగిలుండగానే) పంజాబ్‌పై చిరస్మరణీయ విజయం సాధించింది. ముందుగా బౌలింగ్‌లో నిప్పులు చెరిగి పంజాబ్ కింగ్స్‌ను తక్కువ స్కోర్‌కు కట్టడి చేసిన ఆర్‌సీబీ అనంతరం ఫిల్ సాల్ట్ విధ్వంసంతో సునాయస విజయాన్నందుకుంది. 9 ఏళ్ల తర్వాతా ఫైనల్ చేరిన ఆర్‌సీబీ 18 ఏళ్ల తమ కలను సాకారం చేసుకునేందుకు అడుగు దూరంలో నిలిచింది. మరోవైపు ఊహించని ఆటతీరుతో ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న పంజాబ్ కింగ్స్‌కు క్వాలిఫయర్2 రూపంలో మారో అవకాశం ఉంది. ఆర్‌సీబీ ఈ మ్యాచ్ హోరా హోరీగా సాగుతుందని భావించిన అభిమానులకు నిరాశే ఎదురైంది. ఈ గెలుపుతో 9 ఏళ్ల తర్వాత ఫైనల్‌కు అర్హత సాధించింది. ఆర్‌సీబీ ఫైనల్ చేరడం ఇది నాలుగోసారి. గతంలో 2009, 2011, 2016లో ఫైనల్ చేరిన ఆర్‌సీబీ తృటిలో టైటిల్ చేజార్చుకుంది. క్వాలిఫయర్1 మ్యాచ్ అనంతరం మాట్లాడిన రజత్ పటీదార్ ప్రణాళికలకు తగ్గట్లు ఆడి విజయం సాధించామని తెలిపాడు. సుయాశ్ శర్మ, ఫిల్ సాల్ట్‌పై ప్రశంసల జల్లు కురిపించాడు. ఈ మ్యాచ్‌లో స్పష్టమైన బౌలింగ్ ప్రణాళికలతో బరిలోకి దిగాం. ముఖ్యంగా ఫాస్ట్ బౌలర్లు ఈ పిచ్‌ను అద్భుతంగా ఉపయోగించుకున్నారు. సుయాష్ రాణించిన తీరు అతని లైన్ అండ్ లెంగ్త్ బౌలింగ్ అద్భుతం. అతని బౌలింగ్ గురించి నాకు క్లారిటీ ఉంది. అతను స్టంప్స్‌ను లక్ష్యంగా చేసుకోని బౌలింగ్ చేయాలి. అదే అతని బలం. అతని బౌలింగ్‌ను రీడ్ చేయడం బ్యాటర్ల కు కష్టం. నేనెప్పుడూ అతనికి మంచి చిట్కాలు చెప్పాలనుకుంటాను. నేను అతన్ని అస్సలు కన్ఫ్యూజ్ చేయను. ఈ క్రమంలో అతను కొన్ని పరుగులు ఇచ్చినా పర్వాలేదు. మేం చాలా ప్రాక్టీస్ చేశాం. కాబట్టి ఒక రోజు ప్రాక్టీస్ చేయకపోవడం వల్లే వచ్చే నష్టం ఏం లేదు. ఫిల్ సాల్ట్ చాలా మ్యాచ్‌ల్లో అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. అదిరిపోయే ఆరంభాలు అందించాడు. అతని బ్యాటింగ్‌కు నేను పెద్ద అభిమానిని. డకౌట్ నుంచి అతని ఆటను చూడటం అద్భుతంగా ఉంటుంది. నేను ఎప్పుడూ ఆర్‌సీబీ అభిమానులకు కృతజ్ఞతలుచెబుతాను. మాహోమ్‌గ్రౌండ్‌చిన్నస్వామిలోమాత్రమేకాదువేముఎక్కడికివెళ్లినాఅదిమాసొంతమైదానంఅనిపిస్తుంది. మాఅబిమానుల్ని మేం ప్రేమిస్తున్నాం..ఇంకొకటి గెలవాల్సి ఉంది. ఆ తర్వాత కలిసి వేడుక చేసుకుందాం, అని రజత్ పటీదార్ అన్నాడు.

# అమెరికా:తెలుగు విద్యార్థులకు అవకాశాలు తగ్గిపోతున్నాయా?




అమెరికాపై ఆసక్తి తగ్గుతోందా?

వాస్తవానికి అమెరికాలో ట్రంప్ సర్కారు వచ్చినప్పటి నుంచి విదేశీ విద్యార్థులపై ఆంక్షలు పెరిగాయి. ఎఫ్ 1 వీసాపై వచ్చే విదేశీ విద్యార్థులు, పార్ట్‌టైం జాబ్ చేసుకోవడానికి వీల్లేదని, అలా చేస్తే వారిని తమ దేశం నుంచి పంపించి వేస్తామని అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలోనే ట్రంప్ ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లి, ఖర్చుల కోసం పార్ట్ టైం జాబ్ చేసే భారతీయ విద్యార్థులు, అందులో ఎక్కువ సంఖ్యలో ఉండే తెలుగువారి పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉన్నవాళ్లకు పరవాలేదు.

అమెరికా వెళ్లే వారి సంఖ్య తగ్గుతోందా?

అమెరికాకు వెళ్లేవారి సంఖ్య రాన్రాను తగ్గిపోతుందని స్థానిక కన్సల్టెన్సీ నిర్వాహకులు చెబుతున్నారు. మేం 2010 నుంచి గుంటూరులోని మా కన్సల్టెన్సీ ద్వారా విద్యార్థులను అమెరికాకు పంపిస్తున్నాం. మా దగ్గర నుంచి ఆగస్టులో అమెరికాకు వెళ్లే వారి సంఖ్య ప్రతి ఏటా సగటున 500 మంది వరకు ఉండేది.కానీ, ఇప్పుడు మారిన పరిస్థితుల్లో ఎక్కువగా యూకేను ఎంచుకుంటున్నారు. ఐర్లాండ్, కెనడాతో పాటు జర్మనీ, ఫ్రాన్స్, స్వీడన్ వైపు ఆసక్తి చూపిస్తున్నారు. అక్కడ మరో అడ్వాంటేజ్ ఏమిటంటే పబ్లిక్ యూనివర్సిటీల్లో ఫీజులు చాలా తక్కువగా ఉంటాయి. ఇతర ఖర్చులు కూడా అమెరికాతో పోలిస్తే తక్కువే.


# మిస్ వరల్డ్ పోటీలు బాలీవుడ్ తారల డ్యాన్స్ లతో సందడి


>>2(హ్యుమానిటేరియన్) పురస్కారాన్ని అందించనుంది. ప్రతి ఏటా ఇచ్చే ఈ అవార్డును ఈసారి సోనూ సూద్ అందుకోనుండటం విశేషం.రెండు రోజుల క్రితం నిర్వహించిన "మల్టీమీడియా ఛాలెంజ్" పోటీల విజేతలను మిస్ వరల్డ్ సంస్థ గురువారం రాత్రి ప్రకటించింది. ఈ ఛాలెంజ్‌లో నాలుగు ఖండాల నుంచి నలుగురు సుందరీమణులు విజేతలుగా నిలిచారు. ఆసియాఓషియానియా నుంచి థాయ్‌లాండ్ యూరప్ నుంచి మాంటెనీగ్రో, ఆఫ్రికా నుంచి కామెరూన్, అమెరికాకరేబియన్ దీవుల నుంచి డొమినికన్ రిపబ్లిక్ దేశాల ప్రతినిధులు గెలుపొందారు. ఈ విజయంతో వీరంతా ఫైనల్స్‌లో టాప్40 జాబితాలో తమ స్థానాన్ని ఖాయం చేసుకున్నారు. శనివారం జరిగే తుది పోటీల్లో ప్రపంచ సుందరి కిరీటాన్ని ఎవరు దక్కించుకుంటారనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# ఆంధ్రకు పొంచి ఉన్న వాయుగుండం ముప్పు

>>2ఎన్టీఆర్, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, నంద్యాల, వైఎస్ఆర్ కడప, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. నిన్న గురువారం సాయంత్రం 5 గంటల నాటికి పల్నాడు జిల్లా రెంటపాళ్ళలో 47.5మిమీ, గరికపాడులో 41, సత్తెనపల్లిలో 34.5మిమీ వర్షపాతం నమోదైంది.


**తెలంగాణలో వాతావరణ పరిస్థితి:** తెలంగాణలో నైరుతి రుతుపవనాలు పూర్తిస్థాయిలో వ్యాపించాయి. ఛత్తీస్‌గఢ్, ఒడిశాలోకి కూడా వీటి ప్రభావం విస్తరించిందని అధికారులు తెలిపారు. ఈ ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. వర్షాలతోపాటు గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. ఈ రోజు నల్లగొండలో గరిష్టంగా 37 ది, మహబూబ్ నగర్‌లో కనిష్టంగా 29.5 ది ఉష్ణోగ్రతలు నమోదయ్యే సూచనలు ఉన్నాయి. రాబోయే మూడు రోజులలో ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయికి తక్కువగా, సుమారు ఐదు నుండి ఏడు డిగ్రీల తక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.వాయుగుండం ప్రభావంతో వచ్చే వర్షాలు పంటలకు మేలు చేసే అవకాశమున్నా, కొన్ని ప్రాంతాల్లో వరద ముప్పు కూడా ఉండవచ్చు. అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండటం అత్యంత అవసరం. మత్స్యకారులు వేటకు వెళ్లకూడదు. ప్రభుత్వం ఇప్పటికే సహాయ బృందాలను సిద్ధంగా ఉంచినట్టు సమాచారం.





# ఆంధ్రలో కూడా సినీ అవార్డులను ప్రకటించాలని కోరిన మురళీమోహన్





తెలుగు సినిమా రంగానికి చెందిన సీనియర్ నటుడు, మురళీమోహన్ ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో సినిమా అవార్డుల ప్రకటనలపై తన అభిప్రాయాన్ని వెల్లడించారు. హైదరాబాద్‌లో గద్దర్ అవార్డుల ప్రకటన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, తెలుగు సినీ పరిశ్రమకి సంబంధించి అవార్డుల వ్యవస్థపై సమగ్ర దృష్టితో కూడిన వ్యాఖ్యలు చేశారు.తెలుగు సినిమాకు రెండు రాష్ట్రాల గుర్తింపు అవసరమే తెలుగు సినిమా రంగం అనేది కలిసికట్టుగా ఎదగాల్సిన రంగమని, అది ఏ ఒక్క రాష్ట్రానికి పరిమితమవ్వకూడదని మురళీమోహన్ అభిప్రాయపడ్డారు. తెలుగు సినిమాకు సంబంధించి రెండు రాష్ట్ర ప్రభుత్వాలు అవార్డులు ఇచ్చే విషయంలో ఒక అవగాహనకు రావాలని, వివాదాలకు తావివ్వకుండా వ్యవహరించాలని ఆయన హితవు పలికారు. ఒకే తెలుగు సినిమాకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ అవార్డులు ఇవ్వడం సరైన పద్ధతి కాదని మురళీమోహన్ అభిప్రాయపడ్డారు. ఇలా చేయడం వల్ల అనవసరమైన చర్చలకు, వివాదాలకు దారితీస్తుంది. దీనికి బదులుగా, రెండు రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఒక నిర్ణయానికి రావాలి. ఒక ఏటా ఒక రాష్ట్రం అవార్డులు ప్రకటించాలని సూచనఒక ఏడాది తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటిస్తే, మరుసటి ఏడాది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించాలి. ఈ పద్ధతి పాటించడం వల్ల ఎలాంటి సమస్యలు ఉండవు అని ఆయన సూచించారు. పరిశ్రమ మొత్తానికి సమిష్టిగా గుర్తింపు లభిస్తుంది. ఈ విధానాన్ని అమలు చేస్తే రాజకీయ స్థాయిలో కూడా సినిమాకు మరింత గౌరవం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.తెలుగుసినిమా ప్రపంచవ్యాప్త ప్రభావంతెలుగుసినిమాలుఇప్పుడుప్రపంచవ్యాప్త ఒగా ప్రదర్శితమవుతున్నాయి. తెలంగాణలో ఈ సినిమాకు, ఆంధ్రాలో ఆ సినిమాకు అవార్డు ఇచ్చారనేది వివాదానికి దారితీస్తుంది. తెలుగు సినిమాకు రెండు రాష్ట్రాలూ కావాలి. ఒక రాష్ట్రం ఎక్కువ, మరో రాష్ట్రం తక్కువ కాదు. సినిమాకు సంబంధించి తెలుగు ప్రేక్షకులంతా ఒకటే. తెలుగు సినిమాలను మనకంటే ముందు అమెరికా వాళ్లు చూస్తున్నార్థ అని వివరించారు.ప్రభుత్వాల పై బాధ్యతఈ సందర్భంలో మురళీమోహన్ సూచించిన విధంగా తెలుగు సినిమా పరిశ్రమ, ప్రేక్షకుల ఐక్యతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు. మురళీమోహన్ సూచనపై ఇరు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఎలా స్పందిస్తాయో వేచి చూడాలి.

## విజిలెన్స్ అధికారులకు దొరికిన అవినీతి





>>2ఆస్తుల వివరాలపై విచారణ కొనసాగుతోంది.అక్రమ ఆస్తులపై ఆరోపణల నేపథ్యంలో దాడులుసారంగిపై గత కొన్ని రోజులుగా తన ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారని, అలాగే ఒక ఇంజనీర్‌గా తనకు ఉండే వేతనంతో పోలిస్తే కలిగి ఉన్న ఆస్తుల విలువ అనుమానాస్పదంగా ఉందని వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఈ దాడులు జరిగాయి. గదుతోపాటు పలు పత్రాలు, బంగారు ఆభరణాలను కూడా అధికారులు స్వాధీనం చేసుసకున్నట్లు తెలిసింది. ఈ విచారణలో 26 మంది అధికారులు, అందులో నిమిది మంది డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అధికారులు, 12 మంది ఇన్స్పెక్టర్లు, ఆరుగురు అసిస్టెంట్ సబ్‌ఇన్స్పెక్టర్లు సహా 26 మంది పోలీసు అధికారుల బృందంతో పాటు ఇతర సహాయక సిబ్బంది ఈ సోదాలు నిర్వహించారు.

# అథ్లెటిక్స్ లో భారత్ పసిడి పథకాలు






భారత అథ్లెట్లు, దక్షి ణ కొరియా వేదికగా జరుగుతున్న ఏషియన్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో పసిడి పతకాలతో అదరగొట్టారు. తెలుగు యువ అథ్లెట్ జ్యోతి యర్రాజీ అవినాశ్ సాబ్లెతో పాటు మహిళల 4శ్రీ400 మీటర్ల రిలే టీమ్‌లో భారత్ స్వర్ణ పతకాలతో మెరిసింది. గురువారం జరిగిన మహిళల 100మీటర్ల హర్డిల్స్ రేసును జ్యోతి 12.96 సెకన్ల టైమింగ్‌తో పసిడి పతకాన్ని ఒడిసిపట్టుకుంది. ట్రాక్‌పై జ్యోతి అగ్రస్థానంలో నిలిచింది. యుమి తనకా(జపాన్), వు యన్ని(చైనా) వరుసగా రజత, కాంస్య పతకాలు ఖాతాలో వేసుకున్నారు. జ్యోతి విజయానికి రాష్ట్రం నుంచే కాకుండా దేశవ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. విశాఖపట్నం కి చెందిన జ్యోతి గత కొన్నేళ్లుగా తన ప్రతిభను నిలబెట్టుకుంటూ భారత అథ్లెటిక్స్‌లో ఓ కీలక స్థానాన్ని సంపాదించుకుంది.ఇదే వేళ, పురుషుల స్టీపుల్‌చేస్‌లో భారత స్టార్ అథ్లెట్ అవినాశ్ సాబ్లే కూడా మెరిశాడు.అవినాశ్ ముకుంద్ సాబ్లె శ్8:20:92సెకన్ల టైమింగ్‌తో స్వర్ణం దక్కించుకున్నాడు. మహిళల 4శ్రీ400 మీటర్ల రిలే రేసులో జిస్నా మాథ్యూస్, రూపాల్ చౌదరి, కుంజ రజిత, శుభా వెంకటేశన్‌తో కూడిన భారత జట్టు రేసును 3:34:18 సెకన్లలో పూర్తి చేసి పసిడి కైవసం చేసుకుంది. ఓవరాల్‌గా భారత్‌కు 10వ స్వర్ణం కాగా, లీగ్‌లో ఇప్పటి వరకు భారత్ మూడు స్వర్ణాలు, రెండు రజతాలు, ఒక కాంస్యంతో దూసుకెళుతున్నది.

# తెలంగాణలో కామర్స్ కోర్స్ లపైనే స్టూడెంట్స్ ఆసక్తి

>>2విద్యార్థులు ఎక్కువగా ఆసక్తి చూపారు. మొత్తం సీట్లు పొందిన వారిలో 36 శాతం మంది (21,758) కామర్స్ కోర్సులను ఎంచుకున్నారు. ఆ తర్వాతి స్థానాల్లో ఫిజికల్ సైన్స్ (15,249 మంది), లైఫ్ సైన్స్ (11,005 మంది), ఆర్ట్స్ (5,986 మంది), ఇతర కోర్సులు (6,438 మంది) ఉన్నాయి. మాధ్యమాల వారీగా చూస్తే, 58,575 మంది ఇంగ్లీష్ మీడియంను ఎంచుకోగా, 1,552 మంది తెలుగు మీడియం, 309 మంది హిందీ మీడియంను ఎంచుకున్నారు. మొదటి జాబితాలో అమ్మాయిలే ఎక్కువ సీట్లు దక్కించుకోవడం విశేషం.హైదరాబాద్‌లోని ప్రఖ్యాత నిజాం కాలేజీ సీట్ల భర్తీలో అగ్రస్థానంలో నిలిచింది. ఈ కాలేజీలో అందుబాటులో ఉన్న 1,197 సీట్లకు గాను 1,170 సీట్లు (97.74 ) భర్తీ అయ్యాయి. కోఠి మహిళా కళాశాల (వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం) 93.19 శాతంతో రెండో స్థానంలో, సిటీ కాలేజీ 88.89 శాతంతో మూడో స్థానంలో నిలిచాయి. బేగంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (82.69 ), ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (80.98 ), నారాయణగూడలోని బాబు జగ్జీవన్‌రాం డిగ్రీ కళాశాల (80.29 ) కూడా ఉత్తమ పనితీరు కనబరిచాయి. కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలలో 73.01 , నాంపల్లిలోని ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా కళాశాలలో68.56, హన్మకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో 66.1 , నిజామాబాద్‌లోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో 65.75 సీట్లు భర్తీ అయ్యాయి.ఈసారి దోస్త్‌లో టాప్ 10 ర్యాంకర్లలో నలుగురు కోఠి మహిళా కళాశాలను ఎంచుకోవడం విశేషం. వారిలో ముగ్గురు ఫిజికల్ సైన్సెస్, ఒకరు లైఫ్ సైన్స్ సబ్జెక్టును ఎంచుకున్నారు. ఇంటర్‌లో 99.60 మార్కులతో దోస్త్‌లో రాష్ట్ర ప్రథమ ర్యాంకు సాధించిన వసంత్ కుమార్, 99.40 మార్కులతో ఎనిమిదో ర్యాంకు పొందిన బెక్కరి అక్షిత కూడా నిజాం కాలేజీలో కామర్స్ విభాగంలో సీటు పొందారు.

# పాకిస్తాన్ తో కాల్పుల విరమణ పై ట్రంప్ వాదనను ఖండించిన భారత్



>>2 బెదిరిస్తున్నారు మే7న ఆపరేషన్ సిందూర్ ప్రారంభమైనప్పటి నుండి మే 10న ఆగిపోయే వరకు భారత్, అమెరికా మధ్య చర్చలు జరిగాయని, కానీ ఈ చర్చలలో సుంకాల అంశం ఎప్పుడూ ప్రస్తావనకు రాలేదని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. దీంతో అమెరికాతో చర్చలు జరిపినా సుంకాలకు లొంగిపోయి కాల్పుల విరమణకు మాత్రం అంగీకరించలేదని ఆయన తేల్చిచెప్పేశారు. తద్వారా అమెరికా కోర్టులో ట్రంప్ సర్కార్ వాదనను తిరస్కరించారు. ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. కీలక వాణిజ్య భాగస్వాములతో సహా విదేశీ దేశాలను అధిక దిగుమతి సుంకాలతో బెదిరిస్తున్నారని అమెరికా వాణిజ్య కార్యదర్శి హోవార్డ్ లుట్నిక్ , విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో ఇవాళ కోర్టుకు తెలిపారు.రాజకీయ ఒత్తిడికి బలి చేయలేరువిరమణ, అమెరికా ఎగుమతులపై సుంకాలను తగ్గించమని చైనాను బలవంతం చేయడం వీటిని ఉదాహరణలుగా పేర్కొన్నారు. అయితే ట్రంప్ నిర్ణయాలను నిలిపేస్తే వీటిపై ప్రభావం పడుతుందన్న వాదనను కోర్టు తోసిపుచ్చింది. దిగుమతి సుంకాలతో బెదిరింపుల రాజకీయాలు. అమెరికా వాణిజ్య కార్యదర్శి హోవార్డ్ లుట్నిక్, విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో కోర్టులో ఇచ్చిన వాంగ్మూలంలో, ట్రంప్ తన వాణిజ్య విధానాలను సమర్థించుకునేందుకు విదేశీ దేశాలను అధిక దిగుమతి సుంకాలతో బెదిరిస్తున్నారని ఆరోపించారు. చైనా వంటి దేశాలకు కాల్పుల విరమణలు, వాణిజ్య ఒప్పందాలను నెపం చేయడం ఉదాహరణగా పేర్కొన్నారు. వాణిజ్యాన్ని అమెరికా కోర్టు స్పష్టమైన తీర్పుతో ట్రంప్ వ్యూహానికి బ్రేక్ వేసింది. వాణిజ్య విధానాలను విదేశీ విధానాలపై ఒత్తిడి కోసం వాడుకోవడం సరికాదని తేల్చింది. ఇది గ్లోబల్ పాలసీల్లో పారదర్శకతకు బలమైన నిదర్శనంగా నిలిచింది.




# వైభవ్ సూర్యవంశీని ప్రశంసలతో ముంచెత్తిన ప్రధాని మోదీ

వైభవ్ సూర్యవంశీ 14 ఏళ్లకే ఐపీఎల్ అరంగేట్రం,ఆడిన మూడో మ్యాచ్‌లోనే మెరుపు సెంచరీతో దుమ్మురేపిన క్రికెట్ చిచ్చరపిడుగు తాజాగా ప్రధాని మోదీని కలిశాడు.బీహార్ పర్యటనలో ఉన్న మోదీ పాట్నా విమానాశ్రయం లో వైభవ్‌ను మీట్ అయ్యారు. వైభవ్ పేరెంట్స్ కూడా మోదీని కలిశారు.క్రికెట్‌నే కెరీర్‌గా మల్చుకొని అతి చిన్న వయసులో ఐపీఎల్‌లోకి అడుగుపెట్టిన వైభవ్ పేరు ప్రపంచ వ్యాప్తంగా మారుమోగిపోయింది. పైగా ఐపీఎల్‌లో అత్యంత వేగంగా కేవలం 35 బంతుల్లోనే సెంచరీ చేసిన తొలి భారత ఆటగాడిగా వైభవ్ చరిత్ర సృష్టించాడు. టీమిండియాకు ఆడి దేశానికి ప్రాతినిథ్యం వహించడమే కలగా ముందుకు సాగుతున్న వైభవ్‌ను ప్రధాని మోదీ అభినందించారు.ప్రధాని మోదీని కలిసిన సమయంలో ఆయన పాదాలను తాకి ఆశీర్వాదం తీసుకున్నాడు వైభవ్. యంగ్ క్రికెటర్‌ను కలిసిన విషయాన్ని ప్రధాని మోదీ తన ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేశారు. యువ సంచలన క్రికెటర్, అతని కుటుంబాన్ని పాట్నా ఎయిర్‌పోర్టులో కలుసుకున్నట్లు ఆ పోస్టులో రాశారు. వైభవ్ క్రికెట్ నైపుణ్యాన్ని యావత్ దేశం కీర్తిస్తున్నదని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నట్లు మోదీ తెలిపారు.ఐపీఎల్‌లో(,శిలి) ఏడు మ్యాచ్‌లు ఆడిన వైభవ్ సూర్యవంశీ మొత్తం 252 రన్స్ స్కోర్ చేశాడు. అయితే జైపూర్‌లో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌పై అతను చెలరేగిన తీరు అద్భుతం.తన స్ట్రోక్ ప్లేతో యావత్ క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచాడతను.

# పార్కింగ్ గొడవ ఓ ప్రాణాన్ని బలికొంది



హైదరాబాద్ నగరంలోని చైతన్యపురి ఠాణా పరిధిలో ఘోరమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కొత్తపేట ప్రాంతంలోని వైష్ణవి రుతిక అపార్ట్‌మెంట్‌లో పార్కింగ్ వివాదంలో జరిగిన గొడవ ఒకరి ప్రాణాలు తీసింది. ఈ ఘటన ఇప్పుడు ఆ అపార్ట్‌మెంట్ వాసుల్లో తీవ్ర కలకలం రేపుతోంది. 2025 మే 21న జరిగిన ఈ ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన గంద్ర నాగిరెడ్డి గత 13 ఏళ్లుగా తన కుటుంబంతో కలిసి కొత్తపేటలోని వైష్ణవి రుతిక అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్నారు. ఆయన రియల్ ఎస్టేట్ వ్యాపారి. అదే అపార్ట్‌మెంట్‌లోని ఫ్లాట్ నంబర్402లో అద్దెకు ఉంటున్న సూరి కామాక్షి ఇంటికి ఆమె అల్లుడు కృష్ణ జివ్వాజి వచ్చారు. ఆయన తన కారును అపార్ట్‌మెంట్ ఆవరణలో పార్క్ చేశాడు. గంద్ర నాగిరెడ్డి బయట నుంచి వచ్చి తన కారును కృష్ణ కారు వెనక నిలిపాడు. కృష్ణ జివ్వాజి తిరిగి వెళ్లేందుకు కిందికి రాగా తన కారుపై గీతలు కనిపించాయి. అందుకు నాగిరెడ్డి కారణమని, వాచ్‌మెన్‌తో అతడిని కిందికి రప్పించి దాడి చేశాడు. దాంతో నాగిరెడ్డి చెవిలోంచి రక్తం, నోటిలోంచి నురుగ వచ్చి పడిపోవడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. కానీ, అప్పటికే అతడు మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.ఈ సంఘటన జరిగిన అదే రోజు రాత్రి మృతుడి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. కానీ, అప్పటికే నిందితుడు కృష్ణ జివ్వాజి పరారయ్యాడు. కామాక్షి ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లిపోయింది. పోలీసుల నిరక్ష్యంగా వ్యవహరించిన తీరుపై అపార్ట్‌మెంట్ వాసులు అసహనం వ్యక్తం చేశారు. కేసు జరిగినా, దాని వివరాలను మీడియాకు వెల్లడించకపోవడమే కాకుండా, నిందితుడిని ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడాన్ని వారు తీవ్రంగా ప్రశ్నిస్తున్నారు.పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులు నాగిరెడ్డి మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన మృతి పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్రమైన విషాదంలో మునిగిపోయారు. పార్కింగ్ గొడవ ఒక ప్రాణం తీసిన ఈ ఘటన సమాజానికి తీవ్ర గమనిక. చిన్న విషయాన్ని చర్చల ద్వారా పరిష్కరించకుండా, హింసారూపంలోకి మలచడం భయంకరమైన ఫలితాలను తెలుస్తోంది.


# చంద్రబాబు వ్యాఖ్యలపై జగదీశ రెడ్డి ఫైర్

### 2004లోనే తెలంగాణలో చంద్రబాబు రాజకీయ చరిత్ర ముగిసింది

### హైదరాబాద్‌ను తానే అభివృద్ధి చేశానని పదేపదే చెప్పుకోవడం నవ్వు తెప్పిస్తోంది

### కేసీఆర్ నాయకత్వంలో అది 3.70 లక్షలకు పెరిగింది





బీఆర్ఎస్ సీనియర్ నేత జగదీశ్ రెడ్డి,మహానాడు వేదికగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో స్పందించారు. చంద్రబాబు మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఆయన కొట్టిపారేశారు. పోలవరంబనకచర్ల ప్రాజెక్టుతో పాటు ఇతర అంశాలపై బీఆర్ఎస్‌తప్పుడు ప్రచారం చేస్తోందన్న చంద్రబాబు ఆరోపణలను జగదీశ్ రెడ్డి ఖండించారు.ఆంధ్రప్రదేశ్ లో జరిగే మహానాడులో తెలంగాణ ప్రస్తావన ఎందుకని జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు. "2004లోనే తెలంగాణలో చంద్రబాబు రాజకీయ చరిత్ర ముగిసింది. అయినా, హైదరాబాద్‌ను తానే అభివృద్ధి చేశానని పదేపదే చెప్పుకోవడం నవ్వు తెప్పిస్తోంది" అని ఆయన ఎద్దేవా చేశారు.సంక్షేమంజగదీశ్ రెడ్డి మాట్లాడుతూ, "చంద్రబాబు అబద్ధపు ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు.బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సారించింది. కానీ చంద్రబాబు మాటలు చూస్తుంటే ఆయనకు వాస్తవాలపై అవగాహన లేదన్న విషయం స్పష్టమవుతోంది" అని అన్నారు.తెలంగాణ అభివృద్ధిని వివరిస్తూ, కేసీఆర్(రీదిళి) పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకుపోయిందని జగదీశ్ రెడ్డి తెలిపారు. "ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పుడు తెలంగాణ తలసరి ఆదాయం 1.12 లక్షలు కాగా, కేసీఆర్ నాయకత్వంలో అది 3.70 లక్షలకు పెరిగింది. ప్రస్తుతం కూడా ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం కేవలం 2.50 లక్షలు మాత్రమే. మీ పరిపాలన నిజంగా గొప్పదైతే, ఏపీ ఆదాయం ఎందుకు పెరగడం లేదు?" అని చంద్రబాబును జగదీశ్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. దీనిపై చంద్రబాబు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. 2014 నుంచి ఐదేళ్ల పాటు ఏపీలో జరిగిన అభివృద్ధిని కూడా గుర్తు చేసుకోవాలని హితవు పలికారు.

# బీఆర్ఎస్ నేత ఆత్మహత్య

హైదరాబాద్‌లోని బోరబండ డివిజన్ బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ సర్దార్ (33) బుధవారం రాత్రి తాను నివాసముంటున్న భవనం పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటనతో బోరబండ ఎస్ఆర్‌టీ నగర్‌లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మాజీ డిప్యూటీ మేయర్, స్థానిక కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్, ఆయన భార్య హబీబాషేక్‌ల వేధింపుల కారణంగానే సర్దార్ ఈ దారుణ నిర్ణయం తీసుకున్నారని ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు.ఎస్ఆర్‌టీ నగర్‌లో నివసించే ఎండీ సర్దార్



బుధవారం రాత్రి సమయంలో తన ఇంటి నాలుగో అంతస్తు నుంచి కిందకు దూకేశారు. తీవ్ర గాయాలతో రక్తపు మడుగులో పడి ఉన్న ఆయన్ను కుటుంబసభ్యులువెంటనేఆసుపత్రికితరలించారు. అయితే, అప్పటికే సర్దార్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.వాతావరణ.ఈ ఘటన తెలియగానే సర్దార్ బంధువులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ దంపతుల వేధింపులు భరించలేకనే సర్దార్ ఆత్మహత్య చేసుకున్నారని ఆరోపిస్తూ బోరబండ పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఫసియుద్దీన్ నివాసం వద్ద కూడా భద్రతను కట్టుదిట్టం చేశారు.మృతుడు సర్దార్ సోదరుడు ఎండీ ఇబ్రహీం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాబా ఫసియుద్దీన్, ఆయన భార్య హబీబాషేక్, ఫసియుద్దీన్ పీఏ సప్తగిరితో పాటు మరికొందరిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. తన సోదరుడు సర్దార్ ఇటీవల ఇంటి ఆధునికీకరణ పనులు చేపట్టారని, ఈ క్రమంలో ఫసియుద్దీన్ దంపతులు డబ్బులు డిమాండ్ చేస్తూ తీవ్రంగా వేధించారని ఇబ్రహీం తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ వేధింపులు తట్టుకోలేకనే తన సోదరుడు ఆత్మహత్య చేసుకున్నాడని ఆయన ఆరోపించారు.సర్దార్ మృతదేహాన్ని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మాజీ ఎమ్మెల్యే పి. విష్ణువర్ధన్ రెడ్డి తదితర రాజకీయ ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు కేసు దర్యాప్తును ముమ్మరం చేశారు.